" మధురమైన పిల్లలూ - బ్రాహ్మణులైన మేమే దేవతలుగా అవుతాము. బ్రాహ్మణులైన వ
నాకే తండ్రి ద్వారా శ్రేష్ఠ మతము లభిస్తున్నదనే నషా మీకుండాలి."

ప్రశ్న :- నూతన రక్తము గల వారికి ఏ ఆసక్తి, ఏ మస్తీ(ఆనందము) ఉండాలి?

జవాబు :- పాత ఇనుప యుగముగా తయారైన ఈ ప్రపంచాన్ని నూతన బంగారు యుగముగా తయారు చేయాలని, పాత దానిని కొత్తదిగా తయారు చేయాలనే ఆసక్తి, అభిరుచి ఉండాలి. కన్యలది నూతన రక్తము కనుక వారు తమ తోటివారిని ఉద్ధరించాలి. నషా స్థిరంగా ఉండాలి. ఉపన్యసించునప్పుడు కూడా చాలా ఉత్సాహంగా ఉండాలి.

పాట :- రాత్రి ప్రయాణికుడా అలసిపోకు.... (రాత్ కే రాహీ థక్ మత్‌జానా...)

ఓంశాంతి. పిల్లలు ఈ పాటను అర్థము చేసుకున్నారు. ఇప్పుడు భక్తిమార్గపు గాఢాంధకార రాత్రి పూర్తి అవుతూ ఉంది. ఇప్పుడు మనకు కిరీటము లభించబోతుందని పిల్లలకు తెలుసు. ఇక్కడ కూర్చొని ఉన్నారు. మన లక్ష్యము మనుష్యుల నుండి దేవతలుగా అవ్వడం. స్వయాన్ని గేదెగా(మహిషముగా) భావిస్తే అదే రూపము వస్తుందని సన్యాసులు భావిస్తారు. అది భక్తి మార్గములోని ఉదాహరణము. అలాగే రాముడు వానర సైన్యము తీసుకున్నారని మరొక ఉదాహరణమునిస్తారు. మీరు ఇక్కడ కూర్చొని ఉన్నారు. డబల్ కిరీటధారులైన దేవీ-దేవతలుగా అవుతామని మీకు తెలుసు. పాఠశాలలో చదువుతున్నప్పుడు నేను ఈ చదువు ద్వారా డాక్టరుగా అవుతాను, ఇంజినీరుగా అవుతానని అంటారు. మీరు ఈ చదువు ద్వారా మనం దేవీ-దేవతలుగా అవుతామని భావిస్తారు. ఈ శరీరము వదిలేస్తే మన శిరస్సు పై కిరీటముంటుంది. ఇది చాలా మురికి ఛీ-ఛీ(చెడిపోయిన) ప్రపంచము కదా. నూతన ప్రపంచము ఫస్ట్‌క్లాసుగా ఉంటుంది. పాత ప్రపంచము పూర్తి థర్డ్‌క్లాసు ప్రపంచము. ఇది సమాప్తమవ్వనున్నది. నూతన ప్రపంచానికి అధిపతులుగా చేసేవారు తప్పకుండా విశ్వ రచయితగానే ఉంటారు. ఇతరులెవ్వరూ ఈ చదువును చదివించలేరు. శివబాబాయే మనలను చదివించి నేర్పిస్తారు. తండ్రి తెలిపిస్తున్నారు - మీరు పూర్తి ఆత్మాభిమానులుగా అయితే ఇంకేమీ అవసరము లేదు. మీరు బ్రాహ్మణులుగా అయ్యే ఉన్నారు. మనము దేవతలుగా తయారవుతున్నామని మీకు తెలుసు. దేవతలు చాలా పవిత్రంగా ఉండేవారు. ఇచ్చటి మనుష్యులు ఎంత పతితంగా ఉన్నారు! ముఖము మనుష్యులదే అయినా వ్యక్తిత్వము ఎలా ఉందో చూడండి. దేవతల పూజారులు కూడా వారి ముందుకెళ్ళి - మీరు సర్వగుణ సంపన్నులు, 16 కళా సంపూర్ణులు... మేము వికారులము, పాపులము అని పాడ్తారు. ముఖమేమో వారిది కూడా మనుష్యులదే కాని వారి ముందుకెళ్ళి వారి మహిమను పాడ్తారు. స్వయాన్ని పాపులము, వికారులమని చెప్పుకుంటారు.

మాలో ఏ గుణాలు లేవని అంటారు. వారు కూడా మనుష్యులే. ఇప్పుడు మనము పరివర్తనై దేవతలుగా అవుతామని మీకు తెలుసు. కృష్ణపురములోకి వెళ్లాలనే కోరికతో కృష్ణుని పూజిస్తారు. అయితే కృష్ణుడెప్పుడు వస్తారో వారికి తెలియదు. భగవంతుడు వచ్చి భక్తికి ఫలమునిస్తారని భక్తి చేస్తూ ఉంటారు. మొట్టమొదట మనలను చదివించేదెవరో మీకు నిశ్చయముండాలి. ఇది శ్రీ శ్రీ శివబాబాగారి మతము. శివబాబా మీకు శ్రీమతమునిస్తున్నారు. ఈ విషయాలు ఎవరికి తెలియవో వారు శ్రేష్ఠంగా ఎలా అవ్వగలరు? ఇంతమంది బ్రాహ్మణులు శ్రీ శ్రీ శివబాబా మతమును అనుసరిస్తున్నారు, పరమాత్మ మతము శ్రేష్ఠంగా తయారు చేస్తుంది. ఎవరి అదృష్టంలో ఉంటే వారి బుద్ధిలో కూర్చుంటుంది. లేకుంటే కొంచెము కూడా అర్థము కాదు. అర్థము చేసుకున్నప్పుడు సంతోషించి సహాయము చేయడం ప్రారంభిస్తారు. వీరు ఎవరో చాలామందికి తెలియదు. అందుకే బాబా ఎవ్వరితోనూ కలవరు. వారుఇంకా వారి మతమును ఇవ్వడం ప్రారంభిస్తారు. శ్రీమతమంటే తెలియనందున వారికి కూడా తమ మతమునివ్వడం ప్రారంభిస్తారు. ఇప్పుడు వారు పిల్లలైన మిమ్ములను శ్రేష్ఠంగా తయారు చేసేందుకు వచ్చారు. 5 వేల సంవత్సరాల క్రితము వలె



తండ్రి వచ్చి మనతో కలుసుకున్నారని పిల్లలకు తెలుసు. ఎవరికి తెలియదో వారు ఈ విధంగా 5000సం॥ల క్రితము వలె అని జవాబు చెప్పలేరు. పిల్లలకు ఈ చదువంటే చాలా నషా ఉండాలి. ఇది చాలా ఉన్నతమైన చదువు. మాయ కూడా చాలా విరోధము చేస్తుం

వి. మనము చదివే చదువు ద్వారా మన తలల పై డబుల్ కిరీటాలు వస్తాయని మీకు తెలుసు. భవిష్యత్తులో జన్మ-జన్మాంతరాలు డబుల్ కిరీటధారులుగా అవుతారు. కనుక అందుకై అటువంటి పురుషార్థము పూర్తిగా చేయాలి కదా. దీనిని రాజయోగమని అంటారు. ఎంత విచిత్రము! బాబా ఎప్పుడూ చెప్తూ ఉంటారు - లక్ష్మీనారాయణుల మందిరానికి వెళ్లండి. అక్కడి పూజారులకు కూడా మీరు అర్థము చేయించండి. ఈ లక్ష్మీనారాయణులకు ఈ పదవి ఎలా వచ్చిందో, వీరు విశ్వానికి యజమానులుగా ఎలా అయ్యారో పూజారులు కూడా ఎవరికైనా చెప్పగలగాలి. అలా చెప్పగలిగితే పూజారులకు కూడా గౌరవము లభిస్తుంది. ఈ లక్ష్మీనారాయణులకు ఈ రాజ్యమెలా లభించిందో మేము మీకు చెప్తామని పూజారులకు చెప్పండి. నేను నీకు రాజయోగము నేర్పించి రాజాధి రాజుగా చేస్తానని గీతలో కూడా భగవానువాచ ఉంది కదా. మీరు స్వర్గ వారసులుగా అవుతారు కదా. కనుక మేమిలా అవుతామని పిల్లలకెంత నషా ఉండాలి. ఇక్కడ భలే మీ చిత్రాన్ని, మీ రాజ్య చిత్రాన్ని కూడా ఫొటో తీయించుకోండి. క్రింద మీ ఫొటో పైన మీ రాజ్యము యొక్క చిత్రము ఉండాలి. ఇందులో పెద్ద ఖర్చేమీ లేదు కదా. రాజ దుస్తులు వెంటనే తయారు చేసుకోగలరు. అలా చేస్తే క్షణ-క్షణము మేము దేవతలుగా అవుతున్నామని గుర్తుంటుంది. పైన శివబాబా చిత్రము కూడా ఉండాలి. ఈ ఫోటో కూడా తీసి ఉంచుకోవాలి. మీరు మనుష్యుల నుండి దేవతలుగా అవుతారు. ఈ శరీరము వదిలి మనము దేవతలుగా అవుతాము. ఎందుకంటే మనమిప్పుడు రాజయోగము నేర్చుకుంటున్నాము. అందుకు ఈ ఫోటో కూడా సహాయపడ్తుంది. పైన శివబాబా దాని క్రింద రాజు డ్రస్సులో మీ ఫోటో దాని క్రింద మీ సాధారణ ఫోటో, శివబాబా నుండి రాజయోగము నేర్చుకుని మనము దేవతలుగా, డబుల్ కిరీటధారులుగా తయారవుచున్నాము. చిత్రము మీ వద్ద ఉంటే ఎవరైనా అడిగితే మీకు నేర్పించేవారు ఈ శివబాబా అని మీరు అర్థము చేయించవచ్చు. ఫోటో చూస్తూనే పిల్లలకు నషా ఎక్కుతుంది. దుకాణములో కూడా ఈ ఫోటో

ఉంచుకోండి. భక్తిమార్గములో బ్రహ్మబాబా నారాయణ చిత్రాన్ని జేబులో కూడా ఉంచుకునేవారు. మీరు కూడా మీ ఫోటో మీ వద్ద ఉంచుకుంటే మనము దేవీ దేవతలుగా అవుతున్నామని మీకు గుర్తుంటుంది. తండ్రిని స్మృతి చేసే ఉపాయాలు వెతకాలి. తండ్రిని మర్చిపోవడం వల్లనే క్రింద పడిపోతారు. వికారాలకు వశమైతే సిగ్గుపడ్తారు. ఇప్పుడిక మనము దేవతలుగా అవ్వలేమని హార్ట్‌ఫెయిల్ అయిపోతారు అనగా చదువునే వదిలేస్తారు. ఇప్పుడు మనము దేవతలుగా ఎలా అవుతాము? వికారాలకు వశమై క్రింద పడిపోయిన వారి ఫోటోలు తీసేయమని బాబా చెప్తారు. మీరు స్వర్గములోకి వెళ్లేందుకు అర్హత కోల్పోయారు, మీ పాస్‌పోర్టు క్యాన్సిల్ అయిందని వారికి చెప్పండి. మేము క్రింద పడిపోయామని ఇప్పుడు మేము స్వర్గానికి ఎలా వెళ్తామని వారు కూడా ఫీల్ అవుతారు. నారదుని ఉదాహ

రణమునిస్తారు కదా. “ లక్ష్మిని వరించేందుకు అర్హత ఉందా అని, నీ ముఖము చూసుకో ’ ’ అని నారదునికి చెప్పారు. నారదునికి తన ముఖము కోతి వలె కనిపించింది. అలాగే మనుష్యులకు కూడా మాలో వికారముంటే మేము శ్రీ నారాయణుని లేక శ్రీ లక్ష్మిని ఎలా వరించాలి? అని సిగ్గవుతుంది. బాబా యుక్తులన్నీ తెలిపిస్తారు. అయితే ఎవరికైనా విశ్వాస ముంటే కదా. వికారాల నషా కలిగినప్పుడు ఈ విధంగా ఉంటే, మేము రాజాధి రాజులుగా, డబుల్ కిరీటధారులుగా అవ్వలేమని వారికి అర్థమవుతుంది. పురుషార్థమైతే చేయాలి కదా.ఇటువంటి యుక్తులను రచించి అలా వారికి తెలుపమని బాబా చెప్తున్నారు. ఇప్పుడు రాజ్య స్థాపన జరుగుచున్నది. వినాశనము చాలా సమీపంగా ఉంది. రోజురోజుకు తుఫాను తీవ్రమౌతుంది. బాంబులు మొదలైనవి కూడా తయారవుతున్నాయి. మరి ఈ చదువు భ విష్యత్తులో ఉన్నత పదవి పొందేందుకే చదువుకుంటున్నారు. మీరు ఒక్కసారి మాత్రమే పతి తుల నుండి పావనంగా అవుతారు. మేము నరకంలో ఉన్నామని మనుష్యులకు అర్థమవ్వ దు. ఎందుకంటే రాతి బుద్ధి గలవారిగా ఉన్నారు. ఇప్పుడు మీరు పారసబుద్ధి గలవారిగా అవుతున్నారు. అదృష్టంలో ఉంటే ఈ విషయాలు వెంటనే అర్థము చేసుకుంటారు. లేకుం టే మీరు ఎంత తల బాదుకున్నా(కష్టపడినా) వారి బుద్ధిలో కూర్చోదు. తండ్రిని గురించి తెలియని వారు నాస్తికులు అనగా అనాథలు. కనుక వారిని సనాథలుగా చేయాలి కదా. అందరూ శివబాబా పిల్లలే ఎవరికి జ్ఞానముంటుందో వారు తమ పిల్లలను వికారాల నుండి రక్షిస్తూ ఉంటారు. అజ్ఞానులు వారి పిల్లలను కూడా తమ వలె వికారాలలో పడేస్తూ ఉంటారు. ఇక్కడ వికారాల నుండి రక్షింపబడ్తారు. మొదట కన్యలను రక్షించాలి. తల్లిదండ్రులు తమ పిల్లలను వికారాలలో పడేస్తూ ఉంటారు. ఇది భ్రష్టాచార ప్రపంచమని మీకు తెలుసు. శ్రేష్ఠాచార ప్రపంచము కావాలని కోరుకుంటారు. భగవానువాచ -



" అందరూ భ్రష్టాచారులైనప్పుడు నేను వారిని శ్రేష్టాచారులుగా చేసేందుకు వస్తాను, అందరినీ ఉద్ధరిస్తాను ". గీతలో కూడా సాధు సత్పురుషులు మొదలైన వారినందరినీ ఉద్ధరించేందుకు నేను వస్తానని వ్రాయబడి ఉంది. ఒక్క భగవంతుడే అందరికీ తండ్రి. వారు వచ్చి అందరినీ ఉద్ధరిస్తారు. ఇప్పుడు మీరు మనుష్యులు ఎంత రాతి బుద్ధిగలవారిగా అవుతారో అని ఆశ్చర్యపడ్తారు. ఈ సమయంలో గొప్ప-గొప్పవారికి గీతా భగవానుడు శివుడని తెలిస్తే ఏం జరుగుతుందో తెలియదు. హాహాకారాలవుతాయి. కాని ఇంకా ఆలస్యముంది. లేకుంటే అందరి స్థానాలు ఒక్కసారిగా కదిలిపోతాయి. చాలామంది సింహాసనాలు కదిలిపోతాయి కదా. యుద్ధము మొదలైనప్పుడు వీరి ఆసనాలు కదులుతాయి. ఇక పడిపోతాయని తెలుస్తుంది. ఇప్పుడే కదిలితే చాలా గొడవలు, ఆందోళనలు జరుగుతాయి. పోను పోను ఎక్కువగా జరుగుతాయి. పతిత పావనులు, స్వయం సర్వుల సద్గతిదాత చెప్తున్నారు - " బ్రహ్మ శరీరము ద్వారా స్థాపన చేస్తున్నాను " సర్వులకు సద్గతి అనగా అందరినీ ఉద్ధరిస్తున్నాను. భగవానువాచ - ఇది పతిత ప్రపంచము. వీరందరిని నేను ఉద్ధరించాలి. ఇప్పుడందరూ పతితులుగా ఉన్నారు. పతితులు ఎవరినైనా పావనంగా ఎలా చేయగలరు? మొదట స్వయం పావనంగా అయిన తర్వాత వారి అనుయాయులను పావనంగా చేయాలి. ఉపన్యసించునప్పుడు చాలా నషా ఉండాలి. కన్యలది కొత్త రక్తము. మీరు పాత నుండి కొత్తగా చేస్తున్నారు. మీ ఆత్మ ఏదైతే పాత ఇనుప యుగ వాసిగా అయిపోయిందో, ఇప్పుడు నూతన బంగారు యుగవాసిగా అవుతుంది. మలినము వదులుతూ ఉంటుంది. కనుక పిల్లలకు చాలా ఉత్సాహము, ఆసక్తి ఉండాలి. నషా స్థిరంగా ఉంచుకోవాలి. మీ తోటివారిని ఉద్ధరించాలి. ' గురుమాత ' అని గాయనము కూడా ఉంది. తల్లి గురువుగా ఎప్పుడవుతుందో ఇప్పుడు మీరు అర్థం చేసుకున్నారు. జగదంబనే మళ్లీ రాజరాజేశ్వరిగా అవుతుంది. అక్కడ గురువులెవ్వరూ ఉండరు. గురువుల పరంపర ఇప్పుడే నడుస్తుంది. తండ్రి వచ్చి మాతలపై జ్ఞాన కలశముంచుతారు. ప్రారంభము నుండి ఇలాగే జరుగుతుంది. సెంటర్లలో కూడా బ్రహ్మకుమారీలు కావాలని అంటారు. మీరే నడుపుకోండి అని బాబా విద్యార్థులకు చెప్తారు. ధైర్యము లేదా? అని అడుగుతారు. లేదని చెప్పరు కాని టీచరు కావాలి బాబా అని అంటారు. ఇది కూడా మంచిదే, వారిని గౌరవిస్తారు.

ఈ రోజులలో పరస్పర గౌరవము కూడా సరిగ్గా ఇవ్వరు(వికలమైపోయింది). ఈ రోజు ముఖ్యమంత్రిగా ఉంటారు, రేపటి రోజు ఎత్తేస్తారు(-చంపేస్తారు). స్థిరమైన సుఖము ఎవ్వరికీ లేదు. పిల్లలైన మీకిప్పుడు స్థిరమైన రాజ్య భాగ్యము లభిస్తోంది. బాబా మీకు అనేక విధాలుగా అర్థము చేయిస్తున్నారు. స్వయాన్ని సదా హర్షితంగాఉంచుకునేందుకు చాలా

మంచి-మంచి యుక్తులు తెలిపిస్తున్నారు. శుభ భావన ఉంచాలి కదా. ఓహో! మేము ఈ లక్ష్మీనారాయణులుగా అవుతాము అని భావిస్తారు. కాని భాగ్యములో లేకుంటే పురుషార్థమేం చేస్తారు! బాబా ఏ పురుషార్థము చేయాలో తెలిపిస్తారు కదా. పురుషార్థము ఎప్పుడూ వ్యర్థమవ్వదు. సదా సఫలమవుతుంది. రాజధాని ఎలాగైనా స్థాపనైపోతుంది. మహాభారత యుద్ధము ద్వారా వినాశనము కూడా జరిగి తీరాల్సిందే. పోను - పోను మీలో ఫోర్సు నిండే కొలది వీరంతా వచ్చేస్తారు. ఇప్పుడు ఎంత చెప్పినా అర్థము చేసుకోరు. తర్వాత వారి రాజ్యమే ఎగిరిపోతుంది. ఎంతమంది గురువులున్నారు! ఏదో ఒక గురువుకు శిష్యుడు కాని మానవుడు ఒక్కరు కూడా లేరు. ఇక్కడ మీకు సద్గతిచ్చే సద్గురువు లభించారు. చిత్రాలు చాలా బాగున్నాయి. చిత్రాలు చూపి ఇది సద్గతి అనగా సుఖధామము, ఇది ముక్తిధామము అని అర్థం చేయించాలి. ఆత్మలైన మనమంతా నిర్వాణ ధామములో ఉండేవారమని బుద్ధి కూడా చెప్తుంది. అక్కడ నుండి ఈ శబ్ద ప్రపంచములోకి వస్తాము. మనము అక్కడి నివాసులము. ఈ డ్రామా అంతా భారతదేశముపై తయారుచేయబడి ఉంది. ఇక్కడ శివజయంతి కూడా జరుపుకుంటారు. నేనిప్పుడొచ్చాను, కల్పము తర్వాత మరలా వస్తానని తండ్రి చెప్తున్నారు. ప్రతి 5 వేల సంవత్సరాల తర్వాత తండ్రి వస్తూనే స్వర్గము తయారౌతుంది. క్రీస్తు పూర్వము ఇన్ని సంవత్సరాల ముందు స్వర్గముండేదని చెప్తారు. ఆ స్వర్గమిప్పుడు లేదు. మళ్ళీ తయారవుతుంది. కనుక నరకవాసుల వినాశనము, స్వర్గ వాసుల స్థాపన తప్పకుండా జరగాలి. ఇప్పుడు మీరు స్వర్గవాసులుగా అవుతున్నారు. నరకవాసులందరూ వినాశనమవుతారు. ఇంకా లక్షల సంవత్సరాలున్నాయని వారు భావిస్తారు. పిల్లలు పెద్దవారిగా అయ్యారు, వారి వివాహము చేయాలి..... అని మీరనరు. కొడుకు మీ సలహాలనుసరించకపోతే, స్వర్గవాసిగా అవ్వకుంటే ఏం చేయాలి అని బాబా నుండి శ్రీమతము తీసుకోవాలి. ఆజ్ఞాకారులుగా లేకుంటే వారి దారిలో వారిని పోనివ్వండి అని తండ్రి చెప్తున్నారు. ఇందులో పక్కా నిర్మోహులుగా అవ్వాలి. మంచిది.

మధురాతి మధురమైన అపురూపమైన పిల్లలకు మాత - పిత, బాప్‌దాదాల ప్రియ స్మృతులు మరియు గుడ్‌మార్నింగ్ ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:

1. శ్రీ శ్రీ శివబాబాగారి శ్రేష్ఠ మతమును అనుసరించి స్వయాన్ని శ్రేష్ఠంగా తయారు చేసుకోవాలి. శ్రీమతములో మన్మతము మిక్స్ చేయరాదు. ఈశ్వరీయ చదువును చదువుకుంటున్నాననే నషా ఉండాలి.
2. తోటివారి కళ్యాణము కొరకు యుక్తులు రచించాలి. అందరి పట్ల శుభ భావన ఉంచి ఒకరికొకరు సత్యమైన గౌరవమునివ్వాలి. పై పై(కృత్రిమ) గౌరవము కాదు.

వరదానము :- " ఆత్మిక ఎక్సర్‌సైజ్ మరియు సెల్ఫ్ కంట్రోల్ (స్వయంపై అదుపు) ద్వారా సూక్ష్మతను అనుభవం చేసే ఫరిస్తా భవ "

బుద్ధి యొక్క సూక్ష్మత మరియు తేలికతనము బ్రాహ్మణ జీవితము యొక్క పర్సనాలిటి. సూక్ష్మతయే మహానత కాని అందుకొరకు ప్రతిరోజు అమృతవేళలో అశరీరి స్థితిలో ఆత్మిక ఎక్సర్‌సైజ్ చేయండి. అంతేకాక వ్యర్థ సంకల్పాల భోజనాన్ని తినకుండా పథ్యముండండి. పథ్యముండేందుకు స్వయంపై అదుపు ఉండాలి. ఏ సమయంలో ఏ సంకల్పమనే భోజనాన్ని స్వీకరించాలో ఆ సమయంలో అదే చేయండి. వ్యర్థ సంకల్పాలనే అదనపు భోజనం చేయకండి. అప్పుడు సూక్ష్మ బుద్ధి గలవారిగా అయి ఫరిస్తా స్వరూపమనే లక్ష్యాన్ని ప్రాప్తి చేసుకోగలరు.

స్లోగన్ :- " ప్రతి సెకండు, ప్రతి సంకల్పము, ప్రతి అడుగులో శ్రీమతమును అనుసరించువారే మహాన్ ఆత్మలు. "

-: ఓంశాంతి :-